837) సాళంగనాట

ప॥ మంతనాన నాడేరమ్మ మధురలో యీసుద్దులు । వింతలాయ వినరమ్మ వీనుల పండుగలు ॥

చ॥ గక్కన కృష్ణుడు పుట్టె కంసుని మద మడగె । మొక్కిరి దేవతలెల్ల ముదమందుచు ।
చక్కగా జయంతి నేడు శ్రావణ బహుళాష్టమి । తక్కక దేవకి తల్లి తండ్రి వసుదేవుడు ॥

చ॥ యమున దాటి యట్టె యశోద యింట బెరిగి । జమళితో బలబద్ర సమేతుడై ।
సమమై చంద్రోదయము సమకూడె తోడతోడ । రమణ పువ్వులవాన రాసులుగా కురిసె ॥

చ॥ పనులెల్లా నీడేరె బ్రదికె లోకములెల్లా । నినుపులై ధర్మములు నెలకొనెను ।
వొనర నలమేల్మంగ నురమున నిడుకొని । ఘన శ్రీవేంకటేశుడై కందువ నిలిచెను ॥